క్లుప్తంగా

సీసీ కెమెరాలతో నేరాల అదుపు

బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్

తలకొండపల్లి: సీసీ కెమెరాలతో నేరాలు అదుపు చేయొచ్చని బీజేపీ మండల అధ్యక్షుడు తిర్మణి రవిగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటునకు రవి గౌడ్ కుమారుడు ఆర్యన్ గౌడ్ రూ.10 వేలు ఎస్ఐ శ్రీకాంత్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్, కార్యదర్శి సత్యం, మాజీ ఉప సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు శానిటైజేషన్ కిట్ల పంపిణీ



శానిటైజేషన్ కిట్లను పంపిణీ చేస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్

ఆమనగల్లు: పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ శానిటైజేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు విజయ్‌కృష్ణ, చెన్నకేశవులు, శ్రీకాంత్‌సింగ్, మున్సిపల్ వార్డు అధికారి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు భేష్

ఏసీపీ రాజు



రక్తదాన శిబిరంలో ఏసీపీ రాజు

మంచాల: వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు భేష్ అని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు పేర్కొన్నారు. బుధవారం మంచాల మండలంలోని లోయపల్లి గ్రామంలో వీఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం, రక్త దానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. గ్రామీణ పేదలకు ఉచిత వైద్య సేవలు అందజేయడం అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరూ రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం వీఆర్‌వన్ ఫౌండేషన్ అధినేత వెంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆర్గ నేజర్లు అశ్వల బాలరాజు, జగదీష్, కడారిలింగం, మహేష్, ఏఎస్ఐ సతీష్, డాక్టర్లు మదుసూధన్‌రెడ్డి, భగవాన్, మిద్దె శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ ర్యాంకర్ కల్యాణ్‌కు సన్మానం



పెద్దూర్ తండాలో కల్యాణ్‌ను సన్మానిస్తున్న నాయకులు

తలకొండపల్లి: పెద్దూర్ తండాకు చెందిన ముడావత్ కల్యాణ్ ఇటీవల వెలువడిన ఎంబీబీఎస్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 3077 ర్యాంక్‌తో 494 మార్కులు సాధించి సీటు సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం తండా వాసులు, ప్రజాప్రతినిధులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సక్రి, కిషన్ నాయక్, శంకర్ నాయక్, చందర్, జమ్రు, దేవి, నరేష్, రవి, పుణ్య, సరిత, రమేష్, లచ్చు, దాంమ్లా, శ్రీను, దాస్య, భాస్కర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి



రోడ్డు ఊడ్చుతున్న చైర్మన్ నిరంజన్‌రెడ్డి, కమిషనర్ బాలకృష్ణ

ఇబ్రహీంపట్నం రూరల్: పరిసరాల పరిశుభ్రతే లక్ష్యమని ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛ ఆదిబట్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీసీఎస్ ఎదుట రోడ్లు ఊడ్చి చెత్తను తొలగించారు. వైస్ చైర్మన్ కమాండ్ల యాదగిరి, కమిషనర్ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కడ్తాల్: మైసిగండి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది స్వచ్ఛభారత్ నిర్వహించారు. గ్రామంలోని పలు కాలనీల్లో చీపుర్లు పట్టి శుభ్రం చేశారు. రాందాస్‌నాయక్, రాథోడ్ శ్రీను,, శంకర్‌నాయక్, తులసీరాం, కార్యదర్శి జంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి

ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం పరిధిలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆర్యవైశ్యసంఘం, పద్మశాలిసంఘం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలోని శేరిగూడలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పట్టణంలోని గాంధీచౌక్ వద్ద గాంధీ విగ్రహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశానికి ఆయన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు.



ఇబ్రహీంపట్నం: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి తదితరులు



ఆమనగల్లు: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు



కడ్తాల్: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, వెంకటేశ్‌గుప్తా, దశరథ్‌నాయక్



యాచారం: నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా తదితరులు



మంచాల: ఆరుట్లలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఇబ్రహీంపట్నం రూరల్: నివాళులర్పిస్తున్న చైర్మన్ నిరంజన్‌రెడ్డి



ఆమనగల్లు: నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామ్మోహన్ తదితరులు



మాడ్గుల: నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ మాజీ సభ్యుడు జైపాల్ రెడ్డి, పంచాయతీ అధికారులు



తుర్కయంజాల్: నివాళులర్పిస్తున్న కమిషనర్ అమరేందర్‌రెడ్డి తదితరులు



వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం

ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

- నేటి నుంచి శరన్నవరాత్రి పూజలు
- ప్రతిరోజూ ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

ఆమనగల్లు: పట్టణంలోని పలు దేవాలయాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయకమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆమనగల్లు పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఈ నెల 3 నుంచి 13వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. 3న బాలాత్రిపురసుందరిగా, 4న ధనలక్ష్మీదేవి, 5న అన్నపూర్ణాదేవి, 6న గాయత్రీదేవి, 7న శాకాంబరిదేవి, 8న లలితాదేవి, 9న సరస్వతీదేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసురమర్దిని, 12న రాజరాజేశ్వరిదేవి, 13న దుర్గాదేవి అలంకారంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. భక్తమార్కండేయస్వామి దేవాలయంలో 3 నుంచి 12వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పట్టణంలో దుర్గాభవానీ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు 3 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నారు. దీని కోసం ప్రత్యేక మండపం ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, హోమం, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు దుర్గాభవానీ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.



అన్నపూర్ణేశ్వరిదేవి అమ్మవారు

మైసిగండిలో...

కడ్తాల్: ప్రకృతి రమణీయ క్షేత్రంగా, భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతున్న, దక్షిణ తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన మైసిగండి మైసమ్మదేవత, శివాలయ రామాలయ దేవస్థానంలో కొలువైన అన్నపూర్ణేశ్వరి మహాలక్ష్మి జ్ఞాన సరస్వతిదేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతి యేటా అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతూ వస్తోంది. తొలిరోజు ఆలయంలో విఘ్నేశ్వర, కళశ పూజ, ధ్వజారోహణ పూజ, చండీ హోమం నిర్వహిస్తారు. తొలిరోజు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శన మివ్వనున్నారు. ఉత్సవ ఏర్పాట్లను బుధవారం ఆలయ ఈవో స్నేహలత, ఆలయ ఫౌండర్ ట్రస్టీ శిరోలి పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఇబ్రహీంపట్నం రూరల్: విద్యుత్ తీగల మరమ్మతులు సందర్భంగా ఆదిబట్ల సబ్‌స్టేషన్ ఫీడర్ పరిధి నుంచి ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జయన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయితేజ అపార్ట్‌మెంట్, వసంత కార్పొరేషన్, త్రిపుల్‌ఆర్ అపార్ట్‌మెంట్, శ్రీశ్రీ ఏరో సిటీ, ఎలిగెంట్ ఇన్‌ఫ్రా, టీసీఎస్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ అనిల్

తలకొండపల్లి: బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ అనిల్ పేర్కొన్నారు. మండంలోని పలు గ్రామాల్లో మంగళవారం పార్టీ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయి నుంచి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, మహేష్, మధు, రాజు నాయక్, సురేందర్, కృష్ణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం: సభ్యత్వ నమోదును పార్టీ శ్రేణులు చాలెంజ్‌గా తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ మల్కీజ్‌గూడ, తాడిపర్తి, కుర్మిద్ద గ్రామాల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరిపల్లి అంజయ్య యాదవ్, సాటు మల్లేష్, పల్లపు నరేష్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి: ఫోన్లో సభ్యత్వాలను నమోదు చేయిస్తున్న అనిల్ తదితరులు

కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటా

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల: గన్‌తో కాల్చుకొని ఆత్మ హత్య చేసుకున్న కానిస్టేబుల్ బాలకృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంచాలలో బాలకృష్ణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం సాధించిన బాలకృష్ణ కుటుంబానికి ఆసరగా ఉండకుండా ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలుస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీ రాజు, మంచాల సీఐ బాబ్యు నాయక్, ఏఎస్ఐ సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్, మంచాల, ఉప్పరి గూడ పీఏసీఎస్ చైర్మన్లు వెదెరె హన్మంత్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎడ్మానరేందర్ రెడ్డి, మండల నాయకులు రమాకాంత్‌రెడ్డి, వెంకటేష్, మార సురేష్, జంగయ్య, ఏల్లేష్, గుడ్డి మల్ల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

కాంగ్రెస్ పాలనలో ప్రజా వ్యతిరేకత

- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజా వ్యతిరేకత ప్రారంభమైందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతు రుణమాఫీ చేశామని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం 25 శాతం కూడా మాఫీ చేయలేదన్నారు. వెంటనే మహిళలకు ప్రతినెలా రూ.2500లు, నిరుద్యోగ భృతి పథకాలను అమలు చేయలని కోరారు. హైడ్రాతో నిరుపేదల ఇళ్లు కూల్చటం బాధాకరమన్నారు. పేదల జోలికొస్తే తాము ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాఉద్యమం తీసుకొస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ అనురాధ, మున్సిపల్ కౌన్సిలర్ కమటం రాధమ్మ, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, మాజీ ఎంపీటీసీలు కుమార్, పంతు నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనునాయక్, బీఆర్ఎస్ నాయకులు గుత్తి బాలస్వామి, సయ్యద్ ఖలీల్, ఎంగలి రఘు, నిరంజన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు యాదవ్, వెంకటేశ్, సుభాష్, కమటం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఉద్యాన తోటలకు ప్రాధాన్యం

ఇబ్రహీంపట్నం: ముకునూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ప్రత్యేకాధికారి, ఎంపీడీవో వెంకటమ్మ, ఉపాధి హామీ ఏపీడీ సక్రియనాయక్, ఏపీఓ తిరుపతిచారి, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్‌లు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో స్వచ్ఛత హీ సేవ, ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను సమీక్షించారు. అనంతరం గ్రామస్తులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: ఉద్యాన తోటలకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మాజీ సర్పంచ్ బక్కి కుమార్ పేర్కొన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా పండ్ల తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు. మంగళవారం మండల పరిధిలోని చంద్రధనలో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో, ఏపీఓ కృష్ణ సహకారంతో జాతీయ ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కి కుమార్ మాట్లాడారు. ఆయిల్ పామ్, జామ, మామిడి, డ్రాగన్ ఫ్రూట్ తదితర పండ్ల తోటలకు 100 శాతం సబ్సిడీతో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, శేఖర్, అయ్యప్ప, నర్సింహ, నరేష్, రమేష్, మధు, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: ముకునూర్ గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

ఉపాధి కోసం గ్రామసభ

మాడ్గుల: మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఈసీ తిరుపతిరెడ్డి మాట్లాడారు. ఆయా గ్రామాల్లో ఏయే పనులు నిర్వహించాలనే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. గుర్తించిన పనులను ఈ సభల్లోనే క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, నివేదిక చదివి ఆమోదం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుష్పలత జంగయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు తిరుపతమ్మ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి రాంమోహన్ రెడ్డి, రైతులు, కూలీలు పాల్గొన్నారు.



మాడ్గుల: గ్రామ సభలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఈసీ తిరుపతిరెడ్డి

సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ, గ్రామాల్లోని వాడవాడల్లో బుధవారం తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలను సేకరించి, రకరకాల బతుకమ్మలను పేర్చి గ్రామ చౌరాస్తాల్లో, ఆలయపరిసరాల్లో బతుకమ్మలను పెట్టి పాటలు పాడి నృత్యాలతో అలరించారు.



ఇబ్రహీంపట్నం: మహంకాళి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఆమనగల్లు: సురసముద్రం చెరువులో నిమజ్జనం చేస్తున్న మహిళలు



కడ్తాల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మాడ్గుల: నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ మాజీ సభ్యుడు జైపాల్ రెడ్డి తదితరులు



యాచారం: కుర్మిద్దలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఇబ్రహీంపట్నం: బృందావన్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు